ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక


ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets

ఆదివారం 28-12-2025 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :204 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## కృష్ణా నదిలో తీవ్ర కాలుష్యం.. 113 గ్రామాలకు తాగునీరు బంద్


2 లో

## జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ.. 60 మంది డిప్యూటీ కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు


2 లో

## ఢిల్లీలో మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరిన గాలి కాలుష్యం


2 లో

## శ్మశానవాటిక లేక దళితులకు ఇక్కట్లు పూడ్చిపెట్టిన మృతదేహాన్ని తీసి మరో చోటు


2 లో

## క్వాటర్ మందు ఇస్తేనే లేస్తా.. ఆర్టీసీ బస్సు ముందు మహిళ వీరంగం


2 లో

## నిజామాబాద్‌లో దోపిడీ దొంగల బీభత్సం..

రెండు ఏటీఎంల్లో సుమారు 35 లక్షలు లూటీ


2 లో

## అంబులెన్స్ లేక చెత్త రిక్షాలో మహిళ మృతదేహం తరలింపు


2 లో

## హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదిక విడుదల

# ఏకంగా 15శాతం తగ్గిన క్రైమ్ రేటు


2 లో

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో రిగిన నేరాలపై ఇవాళ సీపీ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2024-2025లో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాలు 15 శాతం మేర తగ్గాయని తెలిపారు. తెలంగాణలోకి ఇతర రాష్ట్రాల నుంచి దోపిడీ గ్యాంగ్‌లు రావాలంటే భయపడుతున్నారని కామెంట్ చేశారు. నగరంలో ఎక్కడ దొంగతనం జరిగినా పట్టుకుంటారనే భావన, ఓ రకమైన భయం దొంగల్లో ఏర్పడిందని అన్నారు. ఇక సోషల్ మీడియాలో సైబర్ క్రైమ్‌పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మరో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చాలా సమర్థంగా పనిచేస్తోందని సజ్జనార్ అన్నారు.వార్షిక నివేదిక ప్రకారం నగరంలో మొత్తం నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2024లో 35,944 కేసులు నమోదైతే, 2025లో అవి 30,690కి తగ్గాయి. ఈ పరిణామంతో సుమారు 15 శాతం క్రైమ్ రేటు తగ్గినట్లుగా నివేదిక సూచిస్తోంది

## హాలిడే సీజన్‌లో అమెరికాను వణికిస్తున్న డెవిన్

# మంచు తుపాను.. 1,800 విమానాలు రద్దు




అమెరికాలో ప్రస్తుతం హాలిడే సీజన్ నడుస్తోంది. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవులు ఉన్నాయి. దీనికి తోడు శీతాకాలం కావడంతో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ప్రజలు హాలిడేను ఎంజాయ్ చేసేందుకు ఇతర ప్రాంతాలకు తరలివెళు న్నాయి. అయితే, ఈ సెలవుల వేళ వింటర్ స్టార్మ్ బీభత్సం సృష్టిస్తున్నాయి. అమెరికాలోని ఈశాన్య రాష్ట్రాలను 'డెవిన్' అనే భారీ మంచు తుపాను అతలాకుతలం చేస్తోంది. క్రిస్మస్ పండుగ ముగిసిన వెంటనే విరుచుకుపడటంతో ప్రయాణ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. ఈ తుపాను కారణంగా దాదాపు 1,800కిపైగా విమానాలు రద్దయ్యాయి. 10 వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 1,802 విమానాలు రద్దుకాగా, 22,349 ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్.కెన్నెడీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, లాగ్వార్డియా విమానాశ్రయం, డెట్రాయిట్ మెట్రోపాలిటన్ వేన్ కౌంటీ విమానాశ్రయం సహా ఈశాన్య, మిడ్‌వెస్ట్‌లోని విమానాశ్రయాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పట్టణ పోరుకు సర్కార్ సై..

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు నగారా?

● పంచాయతీ ఫలితాలతో జోష్.. పట్టణ పోరుకు కాంగ్రెస్ సిద్ధం ● ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనే సర్కార్ ప్లాన్ ● గడువు ముగిసిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లపై దృష్టి ● ఒకేసారి అన్ని పట్టణ సంస్థలకు ఎన్నికల ఆలోచన ● ఓఆర్ఆర్ పరిధి మున్సిపాలిటీల జీహెచ్ఎంసీ విలీనం కీలకం ● జనవరిలో తుది ఓటర్ల జాబితా సిద్ధం ● వార్డు విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతం ● అభివృద్ధి నిధులతో ఎన్నికలకు ముందస్తు హడావిడి


2 లో

## నా రాజీనామాకు కారణం వాళ్లే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. పార్టీ ఫిరాయింపు కేసులు, డిస్క్వాలిఫికేషన్ పిటిషన్లు ఎదుర్కొంటున్న సమయంలో తాను కాంగ్రెస్ లోనే ఉన్నానని సెన్సేషనల్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. నేడు హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. కావాలంటే తాను రాజీనామా చేసి, ఉపఎన్నికలకు వెళ్లి, భారీ మెజారిటీతో మళ్ళీ గెలుస్తానని ధీమా కూడా వ్యక్తం చేసారు. తాను ఆరుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఉపఎన్నికలకు భయపడేది లేదు అన్నారు. అయితే తన ఈ నిర్ణయం వెనుక గల కారణాలను దానం మీడియాతో పంచుకున్నారు.

# కవిత కారుపై 16 చలాన్లు..

# పోలీస్ వ్యవస్థ ఎందుకు నిశ్శబ్దం?


4 లో

● చలాన్లు 16& కానీ వ్యవస్థ మాత్రం మూగబోయిందెందుకు?
● రాజకీయాల్లో 'ప్రత్యేక హోదా' ఉన్నవారికి చట్టం కూడా ప్రత్యేకంగానే పనిచేస్తోందా?
● సామాన్య ప్రజలకే ట్రాఫిక్ రూల్స్..? సంపన్నులకు రూల్స్ అవసరం లేదా..?
● ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన వాళ్లే తప్పు చేస్తే.. ?
● సామాన్యుడికి మూడు చలాన్లు ఉంటె వాళ్లకు ముచ్చెమటలు పట్టించే పోలీసులు ఇప్పుడు ఎక్కడ..?
● ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే కేవలం సంపన్నులకు మాత్రమేనా..?

## నిద్రిస్తున్న తమ్ముడిని గొడ్డలితో నరికిన అన్న


2 లో

గొడ్డలితో నరికి బండరాయితో కొట్టి సొంత అన్నను తమ్ముడు హత్య చేసిన సంఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం మోటాట్ పల్లి గ్రామంలో శనివారం వేకువజామున భయభ్రాంతులకు గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఎర్ర రాజు(32) గత కొంతకాలం క్రితం తన చిన్నమ్మను తీసుకొని హైదరాబాద్ కు వెళ్లాడు.

## మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల ఎఫెక్ట్..

మహిళా కమిషన్ ఎదుట శివాజీ హాజరు


2 లో

దాస్పద వ్యాఖ్యలు చేసిన క్రమంలో తెలంగాణ మహిళా కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం ఆయన 'బుద్ధ భవన్'లోని మహిళా కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం కమిషన్ సభ్యులు ఆయనను విచారించారు. కాగా, 'దండోరా' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూహీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, సగం సగం బట్టలు వేసుకుంటే 'సామాన్లు' కనిపిస్తాయని, అలాంటి వారిని 'దరిద్రపు ములిలిడా' అని మనసులో తిట్టుకుంటారని వ్యాఖ్యానించారు.

# కృష్ణా నదిలో తీవ్ర కాలుష్యం.. 113 గ్రామాలకు తాగునీరు బంద్

తెలుగు రాష్ట్రాల ప్రజలకు వ్యవసాయానికి, తాగునీటికి జీవనాధారమైన కృష్ణానది జలాలు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయి. నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగు నీటిని నిర్లక్ష్యంగా నదిలోకి వదలడం, రాత్రివేళల్లో పారిశ్రామిక వ్యర్థాలు, రసాయనాలను గుట్టుచప్పుడు కాకుండా కలపడం వల్ల కృష్ణా నీరు తాగునీటికి కూడా పనికిరాని స్థితికి చేరుతోంది. దీని ప్రభావంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గత 25 రోజులుగా 113 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సాగునీరు, తాగునీటిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితి కృష్ణానది పరిరక్షణ, ప్రక్షాళన, కాలుష్య నియంత్రణకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నిద్రిస్తున్న తమ్ముడిని గొడ్డలితో నరికిన అన్న

మొదటి పేజీ తరువాయి

అప్పట్నుంచి వావివరసలు లేకుండా చిన్నమ్మతో ఎలా సహజీవనం చేస్తున్నావని రాజుతో తన తమ్ముడు శివకుమార్ తరచూ గొడవ పడుతూ ఉండేవాడు. ఇందులో భాగంగానే ఇంటికి వచ్చిన రాజుతో శివకుమార్ శుక్రవారం అర్ధరాత్రి గొడవపడ్డాడు.

ఈ తరుణంలో నిద్రపోతున్న శివకుమార్ ను ఇంట్లో ఉన్న గొడ్డలితో నరికి, ఆ తర్వాత బండరాయితో కొట్టి దారుణంగా హతమార్చాడు. ఈ విషయం తెలుసుకున్న సీఐ సంపత్ కుమార్, ఎస్ ఐ ఆంజనేయులు, దోమకొండ ఎస్ఐ ప్రభాకర్, బీబీ పేట ఎస్ఐ విజయ్ లు ఘటన స్థలానికి చేరుకుని, విచారణ చేపట్టిన అనంతరం నిందితుడు శివ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సంఘటన స్థలాన్ని ఏఎస్పి చైతన్య రెడ్డి పరిశీలించారు. గ్రామంలో జరిగిన మర్డర్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్తగా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దారుణ హత్యతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.

# మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల ఎఫెక్ట్.. మహిళా కమిషన్ ఎదుట నటుడు శివాజీ హాజరు

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలోనే ఆయన మాట్లాడిన మాటలు సోషల్ మీడియా లో విపరీతంగా వైరల్ అయ్యాయి. దీంతో సింగర్ చిన్మయి శ్రీపాద, ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్, లక్ష్మీ మంచు, రామ్ గోపాల్ వర్మ వంటి పలువురు సెలబ్రిటీలు శివాజీపై తీవ్రంగా విమర్శలు చేశారు. టాలీవుడ్ మహిళా కమిటీ 'మా'కు ఫిర్యాదు చేయగా, విషయం తెలంగాణ మహిళా కమిషన్ వద్దకు చేరడంతో వారు సుమోటోగా కేసు నమోదు చేశారు. అనంతరం చేసిన వ్యాఖ్యలపై హీరో శివాజీ విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేయడంతో ఇవాళ ఆయన కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు.

# నా రాజీనామాకు కారణం వాళ్లే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసారు. పార్టీ ఫిరాయింపు కేసులు, డిస్‌క్వాలిఫికేషన్ పిటిషన్లు ఎదుర్కొంటున్న సమయంలో తాను కాంగ్రెస్ లోనే ఉన్నానని సెన్సేషనల్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. నేడు హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. కావాలంటే తాను రాజీనామా చేసి, ఉపఎన్నికలకు వెళ్లి, భారీ మెజారిటీతో మళ్ళీ గెలుస్తానని ధీమా కూడా వ్యక్తం చేసారు. తాను ఆరుసార్లు ఎన్నికల్లో గెలిచానని, ఉపఎన్నికలకు భయపడేది లేదు అన్నారు. అయితే తన ఈ నిర్ణయం వెనుక గల కారణాలను దానం మీడియాతో పంచుకున్నారు. రాజీనామా చేయడానికి, అవసరమైతే ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి తనకున్న ధైర్యం పార్టీ కార్యకర్తల నుంచే వచ్చిందని అన్నారు.

"రాజీనామా చేయడానికి నా ధైర్యం కార్యకర్తలే, ఉపఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా కార్యకర్తలే" అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై డిస్‌క్వాలిఫికేషన్ పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశిస్తే తాను రాజీనామాకు సిద్ధమని దానం నాగేందర్ ఇప్పటికే ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ.. 60 మంది డిప్యూటీ కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు

తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిని విస్తరించి, దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే సమగ్ర ప్రణాళికను రూపొందించింది. ఈ క్రమంలోనే 30 సర్కిళ్ల సంఖ్యను 60కి పెంచిన నేపథ్యంలో ఆ సర్కిళ్లకు తాజాగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ల నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మరో రెండు, మూడు రోజుల్లో డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలు చేపట్టబోతున్నారు.

ఇటీవల 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో నగర విస్తీర్ణం 650 చదరపు కిలో మీటర్ల నుంచి సుమారు 2,053 చదరపు కిలో మీటర్లకు పెరిగింది. అదేవిధంగా జనాభా కూడా 1.3 కోట్లు దాటింది. ఈ విస్తరణకు అనుగుణంగా జీహెచ్ఎంసీ పరిపాలనా వ్యవస్థను పూర్తిగా పునర్వ్యవస్థీకరించారు. ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి, 150 వార్డులను 300కి పెంచారు. కాగా, 60 సర్కిళ్లకు అనుగుణంగా 60 మంది డిప్యూటీ కమిషనర్లు నియామకం కూడా పూర్తయింది. విలీనమైన 27 అర్బన్ లోకల్ బాడీల మాజీ మున్సిపల్ కమిషనర్లను తాత్కాలికంగా డిప్యూటీ కమిషనర్లుగా నియమించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# శ్మశానవాటిక లేక దళితులకు ఇక్కట్లు పూడ్చిపెట్టిన మృతదేహాన్ని తీసి మరో చోటు



పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం చింతలబెలగాం గ్రామంలో దారుణం జరిగింది. పూడ్చిపెట్టిన మృతదేహాన్ని తీసి మరో ప్రాంతంలో పూడ్చి పెట్టడం కలకలం రేపుతుంది. అయితే, గ్రామంలో దళితులకు శ్మశానవాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దళితులకు శ్మశానవాటిక లేకపోవడంతో రోడ్డు పక్కన మృతదేహాన్ని గ్రామస్థులు పూడ్చి పెట్టారు. మృతదేహం పూడ్చిన స్థలం రైతు ఆధీనంలో ఉండటంతో అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు రాత్రికి రాత్రి మృతదేహాన్ని వెలికి తీసి అయిదు అడుగుల దూరంలో పూడ్చిపెట్టారు.

ఇక, తమకు శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తే ఈ పరిస్థితి ఉండదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2 ఎకరాల 61సెంట్లలో ఉన్న శ్మశానవాటికకు కేటాయించారు. ఇందులో 2 ఎకరాలు అన్యాక్రాంతం కాగా 61 సెట్ల స్థలమే మిగిలింది. అదీ కూడా 60 సెంట్లు చెరువుగా రెవెన్యూ రికార్డులో నమోదు అయింది. ఉన్న ఒక్క సెంటు స్థలంలో సమాధుల నిర్మాణం సరిపోవడం లేదని దళితులు తీవ్రంగా మండిపడుతున్నారు. భవిష్యత్తులో మృతదేహాలని పుడ్చి వేసేందుకు స్థలం లేదని కన్నీరు పెట్టుకుంటున్నారు.

# ఢిల్లీలో మళ్లీ ప్రమాదకర స్థాయికి చేరిన గాలి కాలుష్యం

ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుంది. ఇదివరకు నమోదైన కాలుష్యంతో పోలిస్తే రెండు మూడు రోజుల నుండి తక్కువ కాలుష్య స్థాయిలు నమోదవ్వగా తాజాగా మళ్లీ కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. నేడు రాజధాని నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400కిపైగా నమోదైంది. దీంతో ఢిల్లీని పొగమంచు కప్పేసింది. పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. పలు రైళ్లు, విమానాల రాకపోకలకు సైతం అంతరాయం ఏర్పడింది.

దీంతో ఆలస్యంగా నడవనున్నాయి. ఇక కాలుష్యం కోరల్లో నుండి బయటపడేందుకు ఢిల్లీ ఎప్పటికప్పుడు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే వచ్చే ఏడాది మార్చి నాటికి వాహనాలను పరీక్షించేందుకు రెండు కొత్త ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు, నవంబర్ నాటికి ఐదు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు ప్రారంభించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఢిల్లీలోని ఝుల్ఝులిలో ఉంది. ఇది ఏడాదికి 70వేల వాహనాలను పరీక్షించే సమార్థ్యం కలిగి ఉంది. ఈ ఏడాది సీఎం రేఖ గుప్త రెండు టెస్టింగ్ కేంద్రాలను ప్రారంభించారు.

# క్వాటర్ మందు ఇస్తేనే లేస్తా.. ఆర్టీసీ బస్సు ముందు మహిళ వీరంగం

ప్రకాశం జిల్లాలో ఓ మహిళ మద్యం మత్తులో వీరంగం సృష్టించింది. ఆర్టీసీ బస్సుకు అడ్డంగా రహదారిపై కూర్చుని నానాయాగీ చేసింది. తనకు క్వాటర్ మందు ఇప్పించాలని.. మద్యం ఇచ్చే దాకా అక్కడి నుంచి కదలేది లేదని భీష్మించుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని పుల్లలచెరువు బస్టాండ్ నుంచి ఓ ఆర్టీసీ బస్సు బయల్దేరింది. అదే సమయంలో మద్యం మత్తులో ఉన్న ఓ మహిళ బస్సుకు అడ్డంగా రోడ్డుపై కూర్చుంది. తనకు క్వాటర్ మందు కావాలని.. లేదంటే బస్సును కదలనివ్వనని భీష్మించుకుని కూర్చుంది. దీంతో అరగంటసేపు బస్సును అక్కడే నిలిపివేశారు. ఎంతసేపటికి ఆ మహిళ కదలకపోవడంతో అసహనానికి గురైన ప్రయాణికులు, స్థానికులు ఆమెను బలవంతంగా పక్కకు లాగేశారు. అప్పుడు బస్సు ముందుకు వెళ్లింది. నల్లమల అటవీ ప్రాంతంలోని ఓ గూడేనికి చెందిన మహిళగా భావిస్తున్నారు.

# నిజామాబాద్‌లో దోపిడీ దొంగల బీభత్సం.. రెండు ఏటీఎంల్లో సుమారు 35 లక్షలు లూటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దోపిడి దొంగలు రెచ్చిపోయారు. ముఖాలకు మాస్కులు ధరించి, చేతులకు గ్లౌజులు పెట్టుకొని ఏటీఎంలు లూటీ చేశారు. శనివారం తెల్లవారుజామున కారులో వచ్చిన దుండగులు.. గ్యాస్ కట్టర్ల సహాయంతో ఏటీఎంలను కట్ చేసి అందులోని నగదు దోచుకుపోయారు.

నిజామాబాద్ టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్రా బ్రాంచ్‌కు సంబంధించిన డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏటీఎంలోకి ప్రవేశించిన దుండగులు గ్యాస్ కట్టర్ సహాయంతో మెషిన్ ను కట్ చేసి సుమారు రూ. 25 లక్షలు దోచుకున్నారు. అలాగే నగరంలోని ఐదో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్‌బీఐ ఏటీఎంలోనూ చోరీకి పాల్పడ్డారు. ముందుగా ఏటీఎం సెంటర్‌లో ఉన్న సీసీ కెమెరాలపై స్ప్రే చేసి రికార్డు కాకుండా జాగ్రత్త పడ్డ దుండగులు.. దాదాపు 10 లక్షల వరకు దోచుకుపోయినట్లు తెలిసింది. ఈ రెండు ఘటనా స్థలాలను కామారెడ్డి ఎస్పీ, ఇంచార్జి సీపీ ఎం.రాజేశ్ చంద్ర పరిశీలించారు. చోరీ జరిగిన తీరును పరిశీలించిన అనంతరం.. రెండు బ్యాంకుల మేనేజర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

దోపిడీ జరిగిన ఏటీఎం లోపలి, పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీని సేకరించి, విశ్లేషించాలని ఇంచార్జి సీపీ ఆదేశించారు. అలాగే క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీసు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. ఏటీఎంల దోపిడీతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం నిఘా కట్టుదిట్టం చేశారు. జిల్లాలోకి వచ్చే, పోయే పాయింట్లలో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

# హాలిడే సీజన్‌లో అమెరికాను వణికిస్తున్న డెవిన్ మంచు తుపాను.. 1,800 విమానాలు రద్దు

అమెరికాలో ప్రస్తుతం హాలిడే సీజన్ నడుస్తోంది. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు సెలవులు ఉన్నాయి. దీనికి తోడు శీతాకాలం కావడంతో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ప్రజలు హాలిడేను ఎంజాయ్ చేసేందుకు ఇతర ప్రాంతాలకు తరలివెళ్తున్నాయి. అయితే, ఈ సెలవుల వేళ వింటర్ స్టార్మ్ బీభత్సం సృష్టిస్తున్నాయి. అమెరికాలోని ఈశాన్య రాష్ట్రాలను 'డెవిన్' అనే భారీ మంచు తుపాను అతలాకుతలం చేస్తోంది. క్రిస్మస్ పండుగ ముగిసిన వెంటనే విరుచుకుపడటంతో ప్రయాణ వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది.

ఈ తుపాను కారణంగా దాదాపు 1,800కిపైగా విమానాలు రద్దయ్యాయి. 10 వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 1,802 విమానాలు రద్దుకాగా, 22,349 ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో న్యూయార్క్‌లోని జాన్ ఎఫ్.కెన్నెడీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, లాగ్వార్డియా విమానాశ్రయం, డెట్రాయిట్ మెట్రోపాలిటన్ వేన్ కౌంటీ విమానాశ్రయం సహా ఈశాన్య, మిడ్‌వెస్ట్‌లోని విమానాశ్రయాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

జెట్‌బ్లూ ఎయిర్‌లైన్స్ ఒక్కటే తన షెడ్యూల్‌లో 22 శాతం అంటే సుమారు 225కు పైగా విమానాలను రద్దు చేసింది. ఇతర ప్రధాన విమానయాన సంస్థలు కూడా వందలాది సర్వీసులను నిలిపివేశాయి. డెల్టా ఎయిర్‌లైన్స్ 186 విమానాలను, రిపబ్లిక్ ఎయిర్‌వేస్ 155 విమానాలను, అమెరికన్ ఎయిర్‌లైన్స్ 96, యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 82 విమానాలను రద్దు చేసింది.

తుపాను ప్రభావం న్యూయార్క్ నగరంతో పాటు లాంగ్ ఐలాండ్, కనెక్టికట్, పెన్సిల్వేనియా, ఉత్తర న్యూజెర్సీ ప్రాంతాలపై అధికంగా ఉంది. జాతీయ వాతావరణ విభాగం సుమారు 2.3 కోట్ల మందికి వింటర్ స్టార్మ్ హెచ్చరికలు జారీ చేసింది. న్యూయార్క్ నగరంలో 4 నుంచి 8 అంగుళాల మంచు కురుస్తుందని, ఇతర ప్రాంతాల్లో అడుగు వరకు హిమపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈశాన్య ప్రాంతంలో చాలా వరకు మంచు, తుపాను హెచ్చరికలు జారీ చేసింది.

# అంబులెన్స్ లేక చెత్త రిక్షాలో మహిళ మృతదేహం తరలింపు

నిరుపేద వృద్ధ మహిళ చనిపోతే మృతదేహాన్ని తరలించేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీసం అంబులెన్స్ సదుపాయం కూడా లేదు. దీంతో చెత్త తరలించే రిక్షాపై వృద్ధురాలి మృతదేహాన్ని శ్మశాన వాటికకు తరలించాల్సిన దుస్థితి వచ్చింది. ఏపీలోని మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురంలో ఈ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. మన్యం జిల్లాలోని గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన రాధమ్మ (65) భర్త, కూతురు కొన్నాళ్ల కిందట మృతిచెందారు. దీంతో ఆమె ఒంటరిగా జీవిస్తున్నారు. ఇటీవల రాధమ్మ తీవ్ర అనారోగ్యానికి గురవ్వడంతో ఆమె బంధువులు భద్రగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఆమె చనిపోయారు. రాధమ్మ మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు ఆస్పత్రిలో అంబులెన్స్ లేకపోవడంతో ప్రైవేటు వాహనాన్ని సంప్రదించారు. రూ.2500 అవుతుందని చెప్పడంతో.. అంత మొత్తం చెల్లించే స్తోమత లేక చెత్త సేకరించే రిక్షా బండిలోనే ఇంటికి తరలించారు.

ఇలా ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ లేకపోవడంతో మృతదేహాన్ని చెత్త రిక్షాలో తరలించిన ఘటన ఏపీ వ్యాప్తంగా వైరల్‌గా మారింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వంపై పలువురు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. మృతదేహాలను తరలించేందుకు కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించలేని అసమర్థ ప్రభుత్వం.. ఈ డబుల్ ఇంజిన్ ప్రభుత్వమని విమర్శిస్తున్నారు

# హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదిక విడుదల ఏకంగా 15శాతం తగ్గిన క్రైమ్ రేటు

మొదటి పేజీ తరువాయి

. ముఖ్యంగా క్రైమ్ రేటు తగ్గుదలకు ప్రధాన కారణం పోలీసు శాఖ చేపట్టిన కఠిన చర్యలు, తక్షణ ఎఫ్ఐఆర్ నమోదు విధానం, అధునాతన సాంకేతికత, ప్రజల సహకారమేనని సజ్జనార్ అన్నారు. ఉన్నాయని నివేదిక తెలిపింది. గతంలో బీఎన్ఎస్, ఎస్ఎల్ఎల్ కేసులో 28,005 నుంచి 24,027కు 14 శాతం కేసులు తగ్గాయి. అదేవిధంగా శారీరక నేరాలు 8,447 నుంచి 7,064కు 16 శాతం, సీరియస్ ఫిజికల్ క్రైమ్స్: 700 నుంచి 672కు 4 శాతం, కామన్ ఫిజికల్ అఫెన్సెస్ 7,747 నుంచి 6,392 17 శాతం, ఆస్తి సంబంధిత నేరాలు 5,328 నుంచి 3,817కు 28 శాతం, సీరియస్ ప్రాపర్టీ క్రైమ్స్ 315 నుంచి 217కు 31 శాతానికి కేసులు తగ్గినట్లుగా ఆయన వెల్లడించారు. ఇక నగర పరిధిలో సైబర్ నేరాలు 4,042 నుంచి 3,735కు అంటే 8 శాతం, మహిళలపై నేరాలు 2,482 నుంచి 2,625కు 6 శాతం, పిల్లలపై నేరాలు (పోక్సో) 449 నుంచి 568 అంటే 27 శాతం మేర కేసులు తగ్గినట్లుగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# పట్టణ పోరుకు సర్కార్ సై.. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు నగారా?

తెలంగాణలో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కనుంది. ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. అదే ఉత్సాహంతో రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలఎన్నికలకు సమరశంఖం పూరిచేందుకు సిద్ధమవుతోంది. విద్యార్థుల వార్షిక పరీక్షల సీజన్ ప్రారంభం కాకముందే.. అంటే ఫిబ్రవరి రెండో వారం నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సంకేతాలు పంపింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగియడంతో ప్రస్తుతం ఇవి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. మరోవైపు.. హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగియనుంది. ఈ నేపథ్యంలో గడువు ముగిసిన, ముగియనున్న అన్ని సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్.. తాజాగా ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో జీహెచ్ఎంసీతో కలిపి మొత్తం 8 కార్పొరేషన్లు, 125 మున్సిపాలిటీలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాయి. గడువు ఏప్రిల్ వరకు ఉన్న ఖమ్మం, వరంగల్ వంటి కొన్ని చోట్ల మాత్రం ప్రస్తుతానికి మినహాయింపు ఉండవచ్చు.

ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా రూపకల్పనపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. జనవరి రెండో వారం నాటికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసేలా కార్యాచరణ రూపొందించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన, రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలాన్ని నిరూపించుకోవడంతో పాటు, రాబోయే సాధారణ ఎన్నికలకు ముందే పట్టణ ఓటర్ల మొగ్గు ఎటువైపు ఉందో తెలుసుకోవడానికి ఈ ఎన్నికలను అధికార పార్టీ ఒక 'సెమీఫైనల్'గా భావిస్తోంది.మరోవైపు.. ఎన్నికలకు ముందే ఓటర్లను ఆకట్టుకునేలా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధుల వర్షం కురిపిస్తోంది. పట్టణాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అక్టోబరులోనే రూ. 2,780 కోట్లు విడుదల చేసింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన అన్ని పట్టణ సంస్థల్లో సుమారు 2,432 అభివృద్ధి పనులు ఈ నిధులతో జరగనున్నాయి. కొత్త మున్సిపాలిటీలకు రూ. 15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ. 30 కోట్ల చొప్పున అదనపు నిధులు కేటాయించి జనవరి చివరి నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ఇలా ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు ఎన్నికల వ్యూహాలతో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పోరుకు సర్వం సిద్ధం చేస్తోంది.

# మహిళలకు 'మొబిలిటీ కార్డు'.. ఇక ఆధార్ అవసరం లేదు, ఎలా పని చేస్తుందంటే..?




తెలంగాణ రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ.. అత్యాధునిక సాంకేతికతను జోడించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పౌరులందరికీ 'స్మార్ట్ కార్డులు' పంపిణీ చేయాలనే ఆలోచనలో ఉన్న సర్కారు.. తొలి దశలో 'మహాలక్ష్మి' పథకం కింద ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా కామన్ మొబిలిటీ కార్డులను (సీఎంసీ) జారీ చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టితో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్.. భవిష్యత్తులో కేవలం రవాణాకే పరిమితం కాకుండా డిజిటల్ గవర్నెన్స్‌కు కీలక వేదికగా మారనుంది. ఈ కార్డుల రూపకల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)తో ఒప్పందం కుదుర్చుకుంది.

గతేడాది ప్రారంభమైన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారతలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇప్పటివరకు సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు జరగగా.. ప్రభుత్వం రూ. 8,500 కోట్ల విలువైన టికెట్లను భరించింది. అయితే, ప్రస్తుత విధానంలో ఆధార్ కార్డు చూపించి 'జీరో టికెట్' తీసుకోవడం వల్ల కండక్టర్లు, ప్రయాణికుల మధ్య పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆధార్‌లో ఫోటోలు స్పష్టంగా లేకపోవడం, నకిలీ కార్డుల వినియోగం, పొరుగు రాష్ట్రాల మహిళలతో గుర్తింపు సమస్యలు వంటి కారణాలతో నిత్యం ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సీఎంసీ అనేది కేవలం ఒక బస్సు పాస్ మాత్రమే కాదు. ఇది ఒక మల్టీ-పర్పస్ డిజిటల్ వాలెట్. ఈ కార్డు కలిగి ఉన్న మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ట్యాప్ చేయడం ద్వారా ఉచితంగా ప్రయాణించవచ్చు. అంతేకాకుండా, ఇందులో నగదును లోడ్ చేసుకుని మెట్రో రైలు, ఎంఎంటీఎస్ వంటి ఇతర రవాణా సేవలకు కూడా వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో రేషన్ కార్డు, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ పథకాలను కూడా ఈ కార్డుకే అనుసంధానం చేయాలనేది ప్రభుత్వ భారీ లక్ష్యం. దీనివల్ల ప్రయాణికులకు ఆధార్ కార్డును ప్రతిసారీ వెంట తీసుకెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

ఈ స్మార్ట్ కార్డుల ద్వారా లభించే అతిపెద్ద ప్రయోజనం 'డేటా ఆధారిత పాలన'. ప్రస్తుతం ఏ రూట్లలో మహిళల రద్దీ ఎక్కువగా ఉందో ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు లేవు. సీఎంసీ అమల్లోకి వస్తే, ప్రతి ప్రయాణం డిజిటల్‌గా రికార్డ్ అవుతుంది. ఫలితంగా మహిళలు ఏ సమయాల్లో, ఏ రూట్లలో ఎక్కువగా ప్రయాణిస్తున్నారో తెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రద్దీ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని బస్సులను ఏర్పాటు చేసి, తక్కువ రద్దీ ఉన్న చోట సర్దుబాటు చేయడం ద్వారా ఆర్టీసీకి నష్టాలు తగ్గించవచ్చు. అక్రమ టికెట్ల జారీకి అడ్డుకట్ట పడటంతో పాటు, రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది.

ముందుగా మహిళలతో ప్రారంభించి, క్రమంగా రాష్ట్ర ప్రజలందరికీ ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తేవడం ద్వారా తెలంగాణ డిజిటల్ విప్లవానికి నాంది పలకనుంది. ఒకే కార్డుతో బస్సు, మెట్రో, షాపింగ్, ప్రభుత్వ సేవలను పొందే అవకాశం రావడం తెలంగాణ రవాణా, సామాజిక రంగంలో ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అభ్యర్థులకు బిగ్ అలర్ట్.. టెట్ హాల్ టికెట్లు విడుదల

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఎస్ టెట్ -2026)కు సంబంధించి శనివారం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ హాల్ టికెట్లను విడుదల చేసింది. ఈ మేరకు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాంగా టెట్ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 31 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో రెండు షిఫ్ట్‌లలో జరుగనున్నాయి. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ జర్నల్ నంబర్, పుట్టిన తేదీ వంటి లాగిన్ వివరాలతో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చిన విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://tgtet.aptonline.in/tgtet కు వెళ్లాలని తెలిపారు. అయితే, పరీక్ష కేంద్రంలోకి వెళ్లేవారు వెంట హాల్ టికెట్, ప్రభుత్వం ద్వారి మంజూరు చేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

# వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో యాదగిరిగుట్టలో దర్శన, భద్రతా ఏర్పాట్లపై అధికారుల సమీక్ష



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి భారీగా భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో, ఆలయ పరిసరాల్లో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని క్యూలైన్ల ఏర్పాటు, సెక్టార్ల విభజన, దర్శన సౌకర్యాల మెరుగుదలతో పాటు భద్రతాపరమైన చర్యలను సమగ్రంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిపి అక్షాంశ్ యాదవ్ ఆలయ ప్రాంగణం అంతటా పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



సజావుగా దర్శనం కల్పించేలా అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా, దేవస్థాన భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేసే దిశగా శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల వస్తు సామాగ్రి తనిఖీ కోసం ఏర్పాటు చేసిన నూతన బ్యాగేజీ స్కానర్‌ను ట్రయల్ రన్ నిర్వహించారు. భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస నాయుడు, దేవస్థానం డిప్యూటీ ఆఫీసర్ డి. భాస్కర్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ జె. దయాకర్ రెడ్డి, ఎస్పీఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్‌లో కంటైనర్ లో వైన్ షాప్

ఇది కద నిజం, లంగర్ హౌస్: హైదరాబాద్ కార్వాన్ నియోజకవర్గంలోని లంగర్ హౌస్ డివిజన్‌లో నడిరోడ్డుపై కంటైనర్‌లోనే వైన్ షాప్ ప్రారంభం కావడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గోల్కొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంజూరైన ఓ వైన్ షాప్‌కు తగిన అద్దె స్థలం లభించకపోవడంతో, సంబంధిత దుకాణదారుడు ప్రధాన రహదారిపై కంటైనర్ ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు ప్రారంభించాడు. ప్రధాన రహదారిపై ప్రజా రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతంలో ఇలా కంటైనర్‌లో వైన్ షాప్







నడవడం స్థానికులను, ప్రయాణికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ట్రాఫిక్‌కు ఆటంకం కలగడంతో పాటు, భద్రతా మరియు ప్రజా శాంతి అంశాలపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతులు, నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతుండగా, ఇలాంటి పరిస్థితుల్లో ఎక్సైజ్ అధికారులు, స్థానిక పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నడిరోడ్డుపై మద్యం దుకాణం నిర్వహణ ఎలా అనుమతించబడిందన్న అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రచ్చ యాదగిరి కుటుంబాని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఇది కద నిజం, యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ఇటీవల మృతి చెందిన ప్రసిద్ధ రచయిత, గ్రామీణ అనుభవ వైద్యుడు మరియు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నేత డాక్టర్ రచ్చ యాదగిరి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి, సానుకూలంగా ఆదరణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అంకం నరసింహ, బబ్బూరి వెంకటేష్, బుడిగె సత్తయ్య, కంసాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి ఎం. దండపాణి



ఇది కద నిజం, యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో కొలువైన లక్ష్మీనరసింహస్వామిని తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. దండపాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. పూజానంతరం వేద ఆశీర్వచనం మండపం వద్ద వేద పండితులు జస్టిస్ ఎం.



దండపాణికి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అధికారుల ఆధ్వర్యంలో స్వామివారి ప్రసాదంతో పాటు స్వామివారి ఫోటోను ఆయనకు అందజేశారు.

# సికిందర్ నగర్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. వీరు సికిందర్ నగర్‌లో నిర్వహించిన తిరుకుటుంబ మహోత్సవంలో పాల్గొని, క్రిస్టియన్ సోదరీ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహబూబ్ పేట బీ ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన గొంగిడి సునీత, మహేందర్ రెడ్డి




ఇది కద నిజం, యాదాద్రి భువనగిరి జిల్లా: గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ ఆరే స్వరూప మల్లేష్ గౌడ్ మరియు ఆయన సోదరుడు ఆరే ఎల్లయ్య గౌడ్ అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాన్ని శనివారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ సర్పంచ్ బీ ఆర్ ఎస్ నాయకులు తోటకూరి బీరయ్య, మిట్ట వెంకటయ్య, కందాల రంగారెడ్డి, సోకం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం వ్యవహారం : హరీశ్‌రావు



హైదరాబాద్,ఇది కద నిజం : డిపెండెంట్ ఉద్యోగుల అంశంలో రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మొత్తం ఉద్యోగుల్లో సగం మంది డిపెండెంట్ ఉద్యోగులే ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పిందన్నారు. కార్మికులపై కక్ష కట్టినట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. “సింగరేణి నిధులను ముఖ్యమంత్రి దుర్వినియోగం చేస్తున్నారు. మెస్సీ టూర్ కోసం సింగరేణి నిధులు ఎందుకు వాడారు? దీనిపై అధికారంలోకి వచ్చాక విచారణ చేయిస్తాం. తప్పు చేసిన వారిని జైల్లో పెడతాం. సింగరేణిని ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోంది. తక్షణమే మెడికల్ బోర్డు పెట్టి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలకు ఇవ్వాలి. లేదంటే వారితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇల్లు ముట్టడిస్తాం. జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం. వారికి ధర్నా చేసే హక్కు లేదా.. ప్రశ్నించే హక్కు లేదా? కేసీఆర్ హయాంలో 26 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చాం. వారి సంక్షేమం కోసం రూ.100 కోట్ల నిధి ఇచ్చాం. డెస్కుల్లో పని చేసే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వబోమని రేవంత్‌రెడ్డి అంటున్నారు. కార్డులను 26 వేల నుంచి 10 వేలకు తగ్గిస్తున్నారు” అని హరీశ్‌రావు అన్నారు.

# వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందే స్వర్ణగిరి ధనుర్మాసోత్సవాలు ఘనంగా ప్రారంభం



ఇది కద నిజం, యాదాద్రి భువనగిరి జిల్లా, స్వర్ణగిరి: ఈనెల 30వ తేదీన జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదినానికి సిద్ధంగా స్వర్ణగిరి దేవస్థానంలో ఏర్పాట్లు అంబరాన్ని అంటేటట్లు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన ప్రధాన కార్యక్రమాల్లో భక్తులందరినీ ఆకర్షించేలా వైభవంగా ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. ఉదయం ప్రారంభంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను నిర్వహించి, స్వామివారి ప్రసాద దర్శనం, గోపృష్ట దర్శనం నిర్వహించారు. 5:45 నిమిషాలకు స్వామివారి నిత్యారాధన కోసం సువర్ణ బిందె తీర్థాన్ని బంగారుబావి నుండి తీసుకువచ్చి, 6 గంటలకు పుష్పమాలలతో తోమాల సేవ నిర్వహించారు. 7 గంటలకు స్వామివారిని శోభాయమాన స్వర్ణాభరణాలతో అలంకరించి సహస్ర నామార్చన ఘనంగా జరిగింది.సాయంత్రం 6:30 నిమిషాలకు తిరువీధి ఉత్సవంలో స్వామివారి శోభాయమాన రథం భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ, మృదంగ మంగళ ధ్వనుల మధ్య ఊరేగించింది. ఉత్సవం అనంతరం స్వామివారి ఊయలలో ఆసీనమై భక్తులకు దర్శనం కల్పించారు. ధనుర్మాసోత్సవాల భాగంగా ఆండాళ్ అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం, చీర సారె సమర్పణ, అధ్యయనోత్సవాలు, అష్టలక్ష్మి మండపంలో వసంతోత్సవ సేవ, మరియు నిత్య కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో సుమారు 5000 మందికి పైగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవ, జల నారాయణ స్వామికి మంగళహారతులు నిర్వహించబడ్డాయి. ఈ విధంగా వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు స్వర్ణగిరి స్వామివారి ధనుర్మాసోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిపూర్వకంగా కొనసాగుతున్నాయి.

# అభివృద్ధి పనులకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు



ఇది కద నిజం, సికింద్రాబాద్ : సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాముఖ్యత కల్పిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితఫలమండీ మునిసిపల్ డివిజన్ పరిధిలో సుమారు రూ.75 లక్షల విలువజేసే అభివృద్ధి పనులను పద్మారావు గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధిలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర భాగంలో నిలిపిన ఘనత తమదే అని అన్నారు. కార్పొరేటర్ సామల హేమ, జలమండలి, జీ.హెచ్.ఎం.సీ. అధికారులు విద్యాసాగర్, కుశాల్, కౌశిక్, శ్రీకాంత్, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులతో పాటు నేతలు పాల్గొన్నారు. ఇందిరా నగర్ కాలనీ రోడ్ నెంబరు 2 లో రూ.32.5 లక్షల ఖర్చుతో సివరేజ్ పనులు, జై భవాని టెంపుల్ లైన్/ దేడ్ లాక్ బిల్డింగ్ ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి రూ.1.60 లక్షల ఖర్చుతో సివరేజ్ పనులు ప్రారంభం, గుడ్ విల్ కేఫ్ మెయిన్ రోడ్ లో సివరేజ్ ఇబ్బందులు నివారించేందుకు రూ.3.40 లక్షల ఖర్చుతో సివరేజ్ లైన్ ఎక్స్టెన్షన్ పనులు, జై భవాని మాత గల్లీలో సుమారుగా రూ. 20 లక్షల ఖర్చుతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ఈ సందర్భంగా ప్రారంభించారు. అదే విధంగా మేడిబావి శాఖా గ్రౌండ్ లో రూ.20 లక్షల ఖర్చుతో చేపడుతున్న అభివృద్ధి పనులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పరిశీలించారు. వెంటనే ఓపెన్ జిమ్ సామగ్రిని ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు.


# కవిత కారుపై 16 చలాన్లు..

# పోలీస్ వ్యవస్థ ఎందుకు నిశ్శబ్దం?

- చలాన్లు 16& కానీ వ్యవస్థ మాత్రం మూగబోయిందెందుకు?
- రాజకీయాల్లో 'ప్రత్యేక హోదా' ఉన్నవారికి చట్టం కూడా ప్రత్యేకంగానే పనిచేస్తోందా?
- సామాన్య ప్రజలకే ట్రాఫిక్ రూల్స్..? సంపన్నులకు రూల్స్ అవసరం లేదా..?
- ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన వాళ్లే తప్పు చేస్తే.. ?
- సామాన్యుడికి మూడు చలాన్లు ఉంటె వాళ్లకు ముచ్చెమటలు పట్టించే పోలీసులు ఇప్పుడు ఎక్కడ..?
- ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే కేవలం సంపన్నులకు మాత్రమేనా..?



ఇది కద నిజం, హైదరాబాద్ డెస్క్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కూతురు, ఎమ్మెల్సీ కే. కవిత ప్రయాణించే వాహనంపై వరుసగా 16 ట్రాఫిక్ చలాన్లు నమోదైన విషయం వెలుగు చూసింది. వేగం అతిక్రమణతో పాటు కొన్ని ఇతర రూల్స్ ఉల్లంఘనలకు ఈ చలాన్లు విధించినట్లు సమాచారం. కానీ సామాన్య ప్రజలపై కఠిన చర్యలు తీసుకునే ట్రాఫిక్ వ్యవస్థ కవిత విషయంలో మాత్రం ఎందుకు మౌనం వహిస్తోంది? అన్నది ప్రజల ముఖ్య ప్రశ్నగా మారింది."ప్రత్యేక హోదా" ఉన్నవారికి చట్టం కూడా ప్రత్యేకమా?ట్రాఫిక్ రూల్స్ అందరికీ సమానమని అధికారులు ఎంత చెప్పినా, సమాజంలో మాత్రం ఇద్దరికి రెండు విధానాలు నడుస్తున్నాయని ప్రజల్లో అభిప్రాయం ప్రస్తుతం వెల్లువెత్తుతోంది. మూడో చలానా దాటితేనే లైసెన్స్ సస్పెన్షన్, భారీ ఫైన్, వాహనం సీజ్ వంటి చర్యలు తీసుకునే పోలీసులు, ఒక వాహనానికి వరుసగా 16 చలాన్లు ఉన్నా నిశ్శబ్దంగా ఉండటం ప్రజాస్వామ్య న్యాయవ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.ప్రతిరోజూ రోడ్లపై ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు వందల మంది సామాన్యులకు పోలీసులు ఫైన్ వేస్తున్నారు. సిగ్నల్ దాటినా హెల్మెట్ లేకపోయినా ట్రిపుల్ రైడింగ్ చేసినా సామాన్యులపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకుంటారు. అయితే, ఎమ్మెల్సీ స్థాయి నాయకురాలి వాహనంపై వరుస చలాన్లు నమోదైనా, అదే తీరు, అదే కఠినతరం కనిపించకపోవడం "రూల్స్ నిజంగా అందరికీ సమానమేనా?" అనే సందేహాన్ని ప్రజల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.అవగాహన కల్పించేవారే రూల్స్‌ను అతిక్రమిస్తేఢ?ప్రజలకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాల్సిన స్థానంలో ఉన్న ప్రముఖులు స్వయంగా రూల్స్‌ను అతిక్రమించడం సామాన్యుల్లో అసంతృప్తిని మరింత పెంచుతోంది. ప్రముఖులు తప్పు చేస్తే అది 'అనుకోకుండా'ఢ సామాన్యుడు చేస్తే అది కావాలని చేసినట్టు 'నేరం' అవుతుంది? ఈ ద్వంద్వ వైఖరి పౌర హక్కులపై నేరుగా ప్రభావం చూపిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు."ఫ్రెండ్లీ పోలీసింగ్" అంటే కేవలం సంపన్నులకేనా?తెలంగాణాలో పోలీసులు ప్రచారం చేస్తున్న 'ఫ్రెండ్లీ పోలీసింగ్' పేరిట అందరితో సమానంగా వ్యవహరించాలి. అయితే ప్రజల అభిప్రాయం మాత్రం మరోదే "ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది సంపన్నులకు ఫ్రెండ్లీ, సామాన్యులకు కఠినం" అనే భావన ఇలాంటి సందర్భాల్లో మరింత బలపడుతోంది. ఈ వ్యవహారంపై పోలీసు అధికారుల తీరు ఎలా ఉంటుందో.. కవితపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.. ఆమె ఉపయోగించే కారును సీజ్ చేస్తారా? లేదో వేచి చూడాలి.





## శ్రీ శివ హనుమాన్ శ్యామ్ బాబా మందిర్‌లో అన్నదాన కార్యక్రమం



ఇది కద నిజం, హైదరాబాద్: శ్రీ శివ హనుమాన్ శ్యామ్ బాబా మందిర్, బహదూర్‌పురా, జూ పార్క్ పక్కన ఉన్న తాడ్బాద్ చౌరస్తాలో ఆదివారం, డిసెంబర్ 28, 2025న అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 11:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు కొనసాగనుంది. ఈ శుభ సందర్భంగా భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన సేవను స్వీకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ శివ హనుమాన్ భక్తులు నిర్వహించగా, కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసం భరత్ మహారాజ్‌ను సంప్రదించాలని తెలిపారు. సేవా భావంతో నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో జరుగనుంది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. భార్యాభర్తలు దుర్మరణం



మెట్‌పల్లి,ఇది కద నిజం : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి–కోరుట్ల జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెద్ద గుండు ప్రాంతంలో కారు, లారీ ఢీకొన్న ఘటనలో భార్యాభర్తలు మృతిచెందగా, వారి కుమార్తె తీవ్రంగా గాయపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం మంథని గ్రామానికి చెందిన కోటగిరి మోహన్, అతని భార్య లావణ్య, కుమార్తె కీర్తితో కలిసి జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి కారులో వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వెళ్తుండగా.. పెద్దగుండు ప్రాంతంలో వీరు ప్రయాణిస్తున్న కారు, లారీ పరస్పరం ఢీ కొన్నాయి. ఈ ఘటనలో భార్యాభర్తలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన కీర్తిని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.టిప్పర్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సుమరోవైపు సంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సుకు ఘోర ప్రమాదం తప్పింది. కంది వద్ద జాతీయరహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో 22 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. మెదక్ నుంచి పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 60 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అరగంట ముందే శివంపేట వద్ద ఓ స్కూటీని ఢీ కొట్టినట్లు చెబుతున్నారు. క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా ప్రభుత్వఆస్పత్రికి తరలించారు.

# యువతలో ఉత్సాహం నింపిన

# పటేల్ కేసరి కుస్తీ పోటీలు

- రాంబాగ్ మైదానంలో 7వ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు మూడవ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి
- ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్
- కుస్తీ భారతదేశానికి చెందిన పురాతన సాంప్రదాయ క్రీడ: భూపాల్ గౌడ్
- గ్రామీణ క్రీడా సంస్కృతిని కాపాడటంలో కుస్తీ పోటీల పాత్ర కీలకం
- యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దే కుస్తీ
- నిర్వాహకుడు రాజు పహిల్వాన్‌కు భూపాల్ గౌడ్ అభినందనలు



ఇది కద నిజం, అత్తాపూర్:అత్తాపూర్‌లోని రాంబాగ్ మైదానంలో ఏడవ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు మూడవ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కుస్తీ పోటీలకు రంగరెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, కుస్తీ భారతదేశానికి చెందిన అత్యంత పురాతనమైన సాంప్రదాయ క్రీడ అని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడా సంస్కృతిని కాపాడటంలో కుస్తీ పోటీల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. యువతను శారీరకంగా దృఢంగా, మానసికంగా స్థిరంగా తయారు చేయడంలో ఇలాంటి పోటీలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఏకీకరణకు చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన పేరు మీద నిర్వహిస్తున్న ఈ కుస్తీ పోటీలు యువతకు దేశభక్తి, క్రమశిక్షణను అలవర్చే విధంగా ఉంటాయని భూపాల్ గౌడ్ తెలిపారు. క్రీడల ద్వారా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని సూచించారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కుస్తీ వీరులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ కుస్తీ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకుడు రాజు పహిల్వాను ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఈ పోటీలను కూడా కొనసాగించాలని ఆయన రాజు పహిల్వాన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లిమెంట్ బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి, సాబాధ విజయ్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గిరిజన సమస్యలను దగ్గర నుంచి

# తెలుసుకునే దిశగా చారిత్రక అడుగు

- గిరిజన తండాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలి బస
- జాగృతి జనంబాట యాత్రలో భాగంగా సలార్‌పూర్ తండాలో రాత్రి బస చేసిన కవిత



ఇది కద నిజం, కల్వకుర్తి: తెలంగాణ జాగృతి జనంబాట యాత్రలో భాగంగా శనివారం నగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో పర్యటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు, అదే రోజు రాత్రి కల్వకుర్తి నియోజకవర్గంలోని సలార్‌పూర్ గిరిజన తండాలో బస చేశారు. సలార్‌పూర్ తండాలోని తెలంగాణ జాగృతి యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి రాథోడ్ నివాసంలో కవిత గారు రాత్రి బస చేయడం విశేషంగా నిలిచింది. గిరిజనుల జీవన విధానం, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో తండాలోనే బస చేసినట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో సామాజిక తెలంగాణ సాధన కోసం కేసీఆర్ గారు గిరిజన తండాల్లో బస చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ, అదే స్ఫూర్తితో ఇప్పుడు సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా కవిత గారు జాగృతి జనంబాట యాత్రను చేపట్టినట్లు తెలిపారు.ఇప్పటికే ఈ యాత్ర ద్వారా 16 జిల్లాల్లో పర్యటన పూర్తి చేసిన కవిత గారు, తన పర్యటనల్లో భాగంగా దళిత, ఆదివాసీ, బహుజన నాయకుల నివాసాల్లో, తెలంగాణ జాగృతి నాయకుల ఇళ్లలో బస చేస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. గిరిజన తండాలో బస చేసిన మొదటి మహిళా నాయకురాలిగా కవిత గారు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారని జాగృతి నాయకులు పేర్కొన్నారు. తండాలో రాత్రి గడుపుతూ గిరిజనుల సమస్యలు, జీవన పరిస్థితులు, మౌలిక సదుపాయాల కొరత వంటి అంశాలను దగ్గర నుంచి పరిశీలించి అవగతం చేసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం గిరిజనుల్లో విశేష ఉత్సాహాన్ని నింపిందని, తమ సమస్యలను ప్రత్యక్షంగా వినే నాయకత్వం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేసినట్లు స్థానికులు తెలిపారు.